నారద వర్తమాన సమాచారం

త్వరలో హైదరాబాద్లో భారీ ప్లాజా బిల్డింగ్

తెలంగాణ

హైదరాబాద్ రాయదుర్గం లోని నాలెడ్జ్ సిటీ సమీపం లో భారీ ప్లాజా నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది .

రాష్ట్ర పరిశ్రమలు మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో టి స్క్వేర్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు .

ఈమేరకు టీజీఐఐసీ టెండర్లు ఆహ్వానించింది . మధ్య, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబా టులో ఉండటంతో పాటు, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేలా టి స్క్వేర్ నిర్మాణం ఉండాలని నిర్ణయించారు .

రోజువారి పనులతో క్షణం తీరిక లేకుండా ఉండే వారికి టి స్క్వేర్లో జరిగే ఈవెంట్ల తో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని భావిస్తు న్నారు .

టీస్క్వేర్ నగరంలో ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది . ఇప్పటివరకూ పలువురి సెలబ్రిటీల బర్త్ డేలు , మూవీ అప్డేట్స్ను టైమ్ స్క్వేర్లో ప్రదర్శించే వాళ్లు . ఇప్పుడు హైదరాబా దులో నిర్మించబోతున్నారు ..

హైదరాబాద్ రాయదుర్గం లోని నాలెడ్జ్ సిటీ సమీపం లో భారీ ప్లాజా నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది . | 1